# సాక్షి
## శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం, 22, జనవరి, 2023






### రైలు ఢీకొని ముగ్గురి దుర్మరణం

రైల్వేస్టేషన్ నుంచి విజయమహల్ గేటు వైపు పట్టాలపై నడుచుకుంటూ వెళ్తుండగా ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఎదురుగా వచ్చిన రైలు ఢీకొనడం ముగ్గురు దుర్మరణం చెందారు. 8లో



### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్లు (10 గ్రా) | రూ.58,630 |
| 22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా) | రూ.5,237 |
| 3 శాతం జీఎస్టీతో | రూ.5,394 |
| నవర (8 గ్రా) | రూ.43,152 |

గరిష్టం/కనిష్టం
29.9 /22.8

### వాతావరణం

జిల్లా వ్యాప్తంగా ఆదివారం వాతావరం పొడిగా ఉంటుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతున్నాయి. గాలిలో తేమ 70 శాతం ఉంది.

## న్యూస్‌రీల్

### స్టాఫ్‌నర్సు పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితా

నెల్లూరు (అర్బన్): జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్‌ఎం విభాగంలో ఖాళీగా ఉన్న స్టాఫ్‌నర్సు పోస్టులకు కాంట్రాక్ట్ విధానంలో ఇటీవల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేశామని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జీఓవీ.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో అభ్యర్థులు వివరాలు చూసుకోవాలన్నారు. ఈ జాబితాపై ఎలాంటి అభ్యంతరాలున్నట్లు గుర్తిస్తే తగిన ఆధారాలతో ఈ నెల 24వ తేదీ సాయంత్రంలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అందజేయాలని కోరారు.

### స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించండి

- మూడేళ్ల నివేదికలు ఇవ్వకపోతే ఎలా
- జెడ్పీ సీఈఓ బి.చిరంజీవి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ చిరంజీవి

నెల్లూరు (పొగతోట): స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈఓ బి.చిరంజీవి మండల అధికారులను ఆదేశించారు. శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో వివిధ మండలాల సూపరింటెండెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఈఓ మాట్లాడారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న వినతులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆర్థిక సంఘం విడుదల చేస్తున్న నిధులు సంబంధించిన ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ విషయంలో మండల అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. 2018-19, 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఖర్చుల వివరాలను అనేక మండలాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయలేదన్నారు. ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో అప్‌లోడ్ చేయాలన్నారు. కోర్టులు, లోకాయుక్త కేసులను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. మండలాలకు కేటాయించిన బడ్జెట్, ఖర్చుల వివరాలు సకాలంలో అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ పరిపాలన అధికారులు, వివిధ మండలాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

### డీసీసీబీ, డీసీఎమ్మెస్ పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు




డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి



డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు

నెల్లూరు (వీఆర్సీసెంటర్): జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎమ్మెస్) పాలకవర్గాల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. డీసీసీబీ పాలకవర్గానికి ఈ నెల 18వ తేదీతో ముగియగా, డీసీఎమ్మెస్ పాలకవర్గానికి 22వ తేదీతో ముగియనుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పాలకమండలి సభ్యుల పదవీ కాలాన్ని మరో ఆరునెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో పాటు ఏడుగురు పాలక మండలి సభ్యులుగా మరో ఆరు నెలలు పదవిలో కొనసాగనున్నారు. డీసీఎమ్మెస్ చైర్మన్‌గా వీరి చలపతిరావుతో పాటు ఏడుగురు సభ్యులు జూలై 22వ తేదీ వరకు పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా తమ పాలకమండలిని మరో ఆరు నెలలు పొడిగించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ, సహకారశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలకు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వీరి చలపతిరావు కృతజ్ఞతలు తెలిజేశారు.

రాజ్యాంగ అందలం ఎక్కాలనే దుగ్ధతో చంద్రబాబు రాజకీయ జీవితమంతా మోసాలతోనే సాగుతోందనేందుకు కందుకూరు ఘటన మరో ఉదాహరణంగా నిలుస్తోంది. తన సభకు హాజరై ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలతో పాటు క్షతగాత్రులను సైతం పరిహారం పేరుతో దగా చేశారు. సాక్షాత్తు రిటైర్ జడ్జి జస్టిస్ శేషశయనారెడ్డి కమిషన్ ఎదుట బాధితులు కన్నీళ్లు పెట్టుకోవడంతో టీడీపీ నేతల డొల్లతనం బయటపడింది.




# పరిహారంలోనూ.. దగా.. దగా..

- మృతుల కుటుంబాలకు అందని పరిహారం
- చంద్రబాబు పరిహారం మాటలకే పరిమితం
- ప్రచార ఆర్భాటం, గొప్పల కోసం నేతల పరిహారం ప్రకటన
- సాయం అందలేదని విచారణ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన మృతుల కుటుంబాలు
- బట్టబయలైన టీడీపీ నేతల డొల్లతనం

రాగమ్మ అనే మహిళ బైక్ సైలెన్సర్‌పై పడడంతో ముఖం కాలింది. ఇప్పటికీ ఆమె గాయాలు మానలేదు. ఆమెకు రూ.50 వేల సాయం అందిస్తామని చెప్పారు. కానీ రూ.10 వేలు మాత్రమే ఇచ్చారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెతో పాటు మరి కొందరు కూడా చికిత్స ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నట్లు క్షతగాత్రులు వాపోయారు.

కందుకూరు మండలం కొండముడుసుపాళెంకు చెందిన దళితుడు కలవకూరి యానాది తొక్కిసలాట ఘటనలో మృతి చెందాడు. శుక్రవారం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన యానాది కుమారుడు టీడీపీ నాయకులు ప్రకటించిన పరిహారం మొత్తం మాకు అందలేని చెప్పాడు. ఎవరెవరు ఎంత పరిహారం ప్రకటించారనే వివరాలు కమిషన్ దగ్గర ఉన్నాయి. వాటిలో కొందరు ప్రకటించిన పరిహారం మాకు రాలేదని చెప్పారు. ప్రకటించిన వారిలో ఎవరెవరు పరిహారం ఇవ్వలేదో వివరంగా చెప్పారు.

### విచారణ కమిషన్ ముందు వాంగ్మూలం

తొక్కిసలాట ఘటనపై విచారణ చేపట్టిన రిటైర్ జడ్జి జస్టిస్ శేషశయనారెడ్డి కమిషన్ ప్రధానంగా రెండు ప్రశ్నలే అడిగింది. ప్రమాదం ఎలా జరిగింది.. పరిహారాలు అందాయా? అని. ఈ సందర్భంగా కమిషన్ ముందు బాధితులు తమకు ప్రకటించిన పరిహారం అందలేదని స్పష్టం చేశారు. తమకు ఇప్పటి ఎవరకు ఎవరెవరు ఎంత పరిహారం ఎంతిస్తామన్నారు.. ఇచ్చిన వారెవరనే వివరాలను కమిషన్ దృష్టికి తెచ్చారు. క్షతగాత్రుల చికిత్స ఖర్చుల కోసం ఇస్తామన్న సాయం కూడా అందించలేదని బాధితులు వాపోయారు.

సాక్షి, నెలూరు: టీడీపీ అధినేత చంద్రబాబులో తన ప్రచార్భాటానికి సామాన్యుల ప్రాణాలు పోయినా కనీసం కాసింత మానవత్వం కనిపించదు. పోయిన ప్రాణాలకు పరిహారం అందించే విషయంలో పరిహాసం చేస్తారని గతంలో జరిగిన ఘటనల్లోనూ రుజువైనా.. తాజాగా కందుకూరు ఘటనతో మరోసారి రుజువైంది. టీడీపీ నేతల డొల్లతనం, ప్రచార ఆర్భా టం మరోసారి బట్టబయలైంది. చంద్రబాబు ప్రచార పిచ్చితో తొక్కిసలాట జరిగి 8 మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయారు. దీన్ని ఆసరాగా చేసుకుని ఆ పార్టీ నాయకులు చేసిన ఆర్భాటపు ప్రకటనలు ఉత్తుత్తివేనని తేలింది. కందుకూరు తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు, గాయపడ్డ వారితో టీడీపీ నాయకులు పరిహారం డ్రామా ఆడారు.

**నాడు ఆర్భాటపు ప్రకటనలు**

గత నెల 28న 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు కందుకూరు పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో తొక్కిసలాట జరిగి 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు అక్కడే ఉన్న చంద్రబాబు మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి అందించబోయే పరిహారాన్ని ప్రకటించారు. అదే సమయంలో రాష్ట్రంలోని పలువురు టీడీపీ నేతలు చంద్రబాబు సమక్షంలో తమ తరఫున పరిహారం ప్రకటించారు. ఈ మొత్తాన్ని కలిపితే భారీ మొత్తంతో ఆ కుటుంబాలకు ఆర్థికంగా న్యాయం జరుగుతుందని చంద్రబాబు విలేకరుల సమక్షంలో గొప్పగా చెప్పారు. చంద్రబాబు రూ.15 లక్షలతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా మాత్రమే ఇప్పటి వరకు మృతుల కుటుంబాలకు అందింది. నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ రూ.లక్ష, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ రూ.లక్ష, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు రూ.50 వేలు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు రూ.లక్ష, టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ రూ.50 వేలు, ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము రూ.50 వేలు, కేశినేని చిన్ని రూ.50 వేలు, బేబీనాయన రూ.50 వేలు, కందుకూరుకు చెందిన పారిశ్రామికవేత్త కంచర్ల సుధాకర్ రూ.2 లక్షలు వంతున ఆర్థిక సాయం ప్రకటించారు. అయితే కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు రూ.లక్ష చొప్పున పరిహారం ఇస్తానని చెప్పినా రూ.50 వేలు మాత్రమే ఇచ్చారని మృతుల కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఘటన జరిగిన 25 రోజులు గడుస్తున్నా నేటికి ఆ నాయకులు ప్రకటించిన పరిహారం ఇంకా ఇవ్వకపోవడం గమనార్హం.

## మానవత్వం ఉన్న పేదల ప్రభుత్వం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి

- వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి

కావలి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో మానవత్వం ఉన్న పేదల కోసం పని చేసే ప్రభుత్వం ఉందని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక ఆర్ఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం కావలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో రూ.లక్షల కోట్లు అప్పులు చేసి వాటిని పేద ప్రజలు కోసం ఏ పథకం అమలు చేయలేదన్నారు. చేసిన అప్పులను టీడీపీ నాయకుల జేబులు నింపుకున్నారన్నారు. ప్రజల కోసం చంద్రబాబు ఏ పథకం అమలు చేసాడో చెప్పడానికి ఏమీ లేదన్నారు. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలు, ఓట్లు అనే విషయాన్ని విస్మరించి సమాజంలో పేదల అభ్యున్నతికి విప్లవాత్మకమైన సంస్కరణలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడు పథకం కింద అభివృద్ధి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు మేలు చేకూరిస్తే ఓటు వేస్తారనుకునేదానికి వారికి ఓటు అర్హత కూడా లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అయినా వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు.

**సంక్షేమ పథకాలతో టీడీపీకి సమాధి: మంత్రి కాకాణి**

దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేని విధంగా పేదలకు పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి చేర్చుతున్న ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని, సంక్షేమ పథకాలు సైతం అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ పథకాలే టీడీపీకి ప్రజలే శాశ్వత సమాధి కట్టుతారన్నారు. రాబోయే 30 ఏళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు సేవలు చేస్తుందన్నారు. చంద్రబాబు, కొన్ని మీడియా సంస్థలు కలిసి జగన్‌మోహన్‌రెడ్డిపై రోజూ ప్రజలను తప్పుదోవ పట్టించే బురదచల్లే వార్తలు ప్రచురిస్తున్నాయన్నారు. వాటిని ఎదర్కోవడానికి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన నిజాలు వివరిస్తే చాలన్నారు.

**ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్నా.. : వేమిరెడ్డి**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉన్నప్పటికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కష్టపడి పేదలను ఆదుకోవడానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ రాష్ట్రం, ప్రజల అభివృద్ధికి 2019లో సమష్టిగా పనిచేసి జగన్‌మోన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసినట్లుగానే, 2024లో కూడా సమిష్టిగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో శ్రమపడి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే, టీడీపీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ఇప్పుడు గ్రామ స్థాయిలో పటిష్టమైన వ్యవస్థతో బలంగా ఉందన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడో సారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు, ఎంపీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కావలి, కనిగిరి, ఎర్రగొండపాళెం నియోజకవర్గాల పరిశీలకులు కదిరి బాబురావు, మన్నెమాల సుకుమార్‌రెడ్డి, పి.రూప్‌కుమార్‌యాదవ్, తూర్పు రాయలసీయ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, పందిటి కామరాజు, షేక్ షాహుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారులను పొదుపు సంఘాల్లో చేర్పించాలి



మాట్లాడుతున్న మెప్మా పీడీ రవీంద్ర

నెల్లూరు సిటీ: జగనన్న కాలనీల్లోని గృహ లబ్ధిదారులందరిని పొదుపు సంఘాల్లో చేర్పించాలని, ప్రతి ఒక్కకీ రూ.35 వేలు రుణం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర అన్నారు. మెప్మా కార్యాలయంలో శనివారం సీఎంఎం, సీఓ, సీఎల్, ఆర్‌పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఇళ్ల అందజేయాలని ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతుందని తెలిపారు. లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. గృహ లబ్ధిదారులు ఎవరైనా తమకు వద్దన్న వారికి నోటీసులు వెంటనే అందజేయాలన్నారు. పీఎం స్వానిధి, తోడు, చేయూత లబ్దిదారులకు రుణం మంజూరు చేసి, రికవరీ చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు. డూప్లికేట్ గ్రూప్‌లను తొలగించడానికి బ్యాంక్‌ల నుంచి అన్ని వివరాలు సేకరించాలన్నారు. ఆ గ్రూప్‌లను తొలగించాలని ఆదేశించారు. సిబ్బంది ఎవరైనా పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఓ వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్, చంద్రశేఖర్, ఐబీపీ అంకయ్య, సుధాకర్, సురేంద్ర, హర్షిత, సౌజన్య, సీఎంలు, సీఓలు పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా జట్ల ఎంపిక

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర స్థాయి సీఎం కప్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా క్రీడా జట్ల ఎంపికలు శనివారం ఉత్సాహంగా జరిగాయి. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, టేబుల్‌టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ బాల, బాలికల జట్ల ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్నెల్, డీఎస్ఏ సీఈఓ డి.పుల్లయ్య, చీఫ్ కోచ్ ఆర్కే ఎతిరాజ్ మాట్లాడుతూ ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ నెల 24వ తేదీ ఖోఖో, హాకీ, బాల్‌బ్యాడ్మింటన్, 25వ తేదీ ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, వాలీబాల్ జట్ల ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు.

## నేడు కానిస్టేబుల్స్ రాతపరీక్ష

- 811 మందితో బందోబస్తు

నెల్లూరు (క్రైమ్): కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరగనుంది. నెల్లూరు, కావలి పరిధిలోని 52 కేంద్రాల్లో 20,952 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. శనివారం అన్ని పరీక్ష కేంద్రాలను ఆయా ప్రాంత పోలీసు అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎస్పీ సీహెచ్ విజయారావు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. నెల్లూరు పరిధిలోని 44 కేంద్రాల వద్ద 14 మంది సీఐలు, 47 మంది ఎస్ఐలు, 137 మంది ఏఎస్ఐ/హెచ్‌సీలు, 165 మంది కానిస్టేబుల్స్, మహిళా సిబ్బంది 74, హోమ్‌గార్డులు 71, మహిళా పోలీసులు 83 మందిని, కావలిలోని 8 పరీక్ష కేంద్రాల వద్ద 250 మంది పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని జెరాక్స్ సెంటర్లను మూయించేశారు. కేంద్రాల్లోకి అభ్యర్థులు, పరీక్ష విధులకు కేటాయించిన సిబ్బందిని మాత్రమే అనుమతించనున్నారు. పరీక్షకు గంట ముందు నుంచే కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారు. నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత, ఉల్లాసం

- అట్టహాసంగా రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం
- 12 జిల్లాల నుంచి 48 జట్లు

ఆత్మకూరు: క్రీడలతో మానసిక ప్రశాంతత, ఉల్లాసం కలుగుతాయని, విద్యార్థి దశ నుంచే క్రీడలపై అత్యంత ఆసక్తి చూపాలని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. రాష్ట్రస్థాయి అండర్–14, 17 విద్యార్థులకు శనివారం నెట్‌బాల్ టోర్నమెంట్ ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 12 జిల్లాల నుంచి 48 జట్లు, 580 మంది విద్యార్థులు ఈ క్రీడాపోటీలకు హాజరైనట్లు ఆటల పోటీల కన్వీనర్, పాఠశాల పీఈటీ తిరుపతయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడు తూ ఆత్మకూరు వంటి వెనుకబడిన ప్రాంతంలో గతంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారని, అదే స్ఫూర్తిని ప్రస్తుతం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**తొలిరోజు పోటీలు**

తొలిరోజు జరిగిన టోర్నమెంట్‌లో అండర్–14 బాలుర విభాగంలో వైఎస్సార్ జిల్లా జట్టు ప్రకాశం జట్టుపై 11–01 గోల్స్‌తో, వెస్ట్ గోదావరి జట్టు కృష్ణా జట్టుపై 11–0, విశాఖపట్నం జట్టు చిత్తూరు జిల్లా జట్టుపై 6–1 తేడాతో నెల్లూరు జిల్లా జట్టు గుంటూరు జిల్లా జట్టుపై 6–1 గోల్స్ తేడాతో, అనంతపురం జట్టు వెస్ట్ గోదావరి జిల్లా జట్టుపై 6–3 గోల్స్ తేడాతో విజయం సాధించాయి. అండర్ 17 బాలికల విభాగంలో వైఎస్సార్ జిల్లా జట్టు కృష్ణా జిల్లా జట్టుపై 15–1 గోల్స్, నెల్లూరు జిల్లా జట్టు గుంటూరు జిల్లా జట్టుపై 7–3 గోల్స్ తేడాతో, వెస్ట్ గోదావరి జిల్లా జట్టు కృష్ణా జిల్లా జట్టుపై 5–1 తేడాతో, అనంతపురం జిల్లా జట్టు కర్నూలు జిల్లా జట్టు 8–0 తేడాతో గెలుపొందగా, అనంతపురం జట్టు విశాఖపట్నం జట్టుతో తలపడగా 4–4 గోల్స్‌తో డ్రా అయినట్లు తెలిపారు. అండర్–17 బాలుర, అండర్–14 బాలికల వివిధ జిల్లాల జట్లు టోర్నమెంట్స్‌లో హోరాహోరీగా తలపడ్డాయని నిర్వాహకులు తిరుపతయ్య వివరించారు. జిల్లా డిప్యూటీ విద్యాధికారి భిక్షాలు, కావలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎం హరిప్రసాద్, విద్యాకమిటీ చైర్మన్ మల్లికార్జున, ఎస్ఆర్‌జేడీ పీడీ ఎస్.వెంకటేశ్వర్లు, హెచ్ఎం శేషాద్రివాసు తదితరులు పాల్గొన్నారు.



నెట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎంపీపీ

# రైలు ఢీకొని ముగ్గురి దుర్మరణం





నెల్లూరు(క్రైం): పట్టాలపై నడిచి వెళ్తుండగా రైలు ఢీకొనడం ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన శనివారం రాత్రి స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని అండర్ బ్రిడ్జిపై జరిగింది. రైల్వే పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ వైపు నుంచి విజయమహల్ వైపు అప్‌లైన్ రైలు పట్టాలపై కొందరు నడుచుకుంటూ వెళ్తున్నారు. అండర్ బ్రిడ్జిపైకి వచ్చేసరికి ధర్మవరం నుంచి నర్సాపురం వెళ్తున్న నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ వీరిని ఎదురుగా ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు పురుషులు రైలు పట్టాపై ఛిద్రం కాగా, మరో మహిళ బ్రిడ్జిపై నుంచి కింద రోడ్డుపై పడడంతో తల పగిలి మృతి చెందింది. మృతదేహాల వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుల వివరాలు లభించలేదు. ముగ్గురిది 45 నుంచి 50 ఏళ్ల లోపు వయసు ఉంటుందని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో దొరికిన బ్యాగులను పరిశీలించగా ఒక వ్యక్తి ఐడెంటిటీ కార్డు దొరికింది. అందులో పూర్వం కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో చేరిన నందివాడ మండలం పుట్టగుంట గ్రామం సచివాలయంలో వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ తెన్నేటి సరస్వతీరావు పేరుతో ఉన్న ఐడెంటిటీ లభించింది. మరో బ్యాగ్‌లో ఈ నెల 20న శుక్రవారం తిరుమలలోని పీఏసీ–1 హాల్లోని లాకర్ తీసుకున్నట్లు రసీదు లభించింది. అందులో బి.రమేష్ నాయక్ అనే పేరు ఉంది. మహిళ వివరాలు తెలియరాలేదు. పోలీసుల విచారణలో మృతుల్లో ఒకరు విజయవాడ నుంచి వచ్చిన విక్రమసింహపురి ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరు దిగినట్లు గుర్తించారు. మరో ఇద్దరు బెంగళూరు నుంచి కాకినాడ వెళ్లే శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వచ్చి నెల్లూరులో దిగినట్లు నిర్ధారించారు. రైల్వే పోలీసులు దొరికిన ఆధారాలతో పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఐకాన్‌లా మున్సిపల్ బస్టాండ్

- మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి



నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణానికే వన్నె తెచ్చేలా నిర్మాణం అవుతున్న మున్సిపల్ బస్టాండ్ ఓ ఐకాన్‌లా తయారవుతుందని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ బస్టాండ్‌లో భవనాల నిర్మాణాన్ని ఆయన శనివారం పలువురు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. బస్టాండ్‌లో జరుగుతున్న నిర్మాణ పనుల ప్రాంతాన్ని అన్ని వైపులా తిరిగి పరిశీలించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరుతో సుమారు రూ.3 కోట్ల సొంత నిధులతో నిర్మిస్తున్న ఈ బస్టాండ్ ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేలా రూపొందించాలని ఇప్పటికే ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తయ్యేలా ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అనంతరం పార్టీ నాయకులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, ప్రతాప్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ఐవీ రమణారెడ్డి, కలాం, బొమ్మిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# న్యాక్ మెయిల్స్‌కు స్పందించాలి

- డాక్టర్ ఎల్. విజయకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న అంబేడ్కర్ యూనివర్సిటీ సహాయ సేవా విభాగం ఇన్‌చార్జి డైరెక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి

నెల్లూరు (టౌన్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి సంబంధించి న్యాక్ అధికారులు పంపించే మెయిల్స్‌కు తక్షణమే స్పందించి సమాధానం ఇవ్వాలని యూనివర్సిటీ అభ్యాసక సహాయ సేవా విభాగం ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి సూచించారు. శనివారం స్థానిక సర్వోదయ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్‌లో అకడమిక్ కౌన్సిలర్లు, పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్సిటీ అందిస్తున్న సేవలపై ఇంగ్లిష్‌లో 20 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళి మెయిల్ ద్వారా విద్యార్థులకు అందుతుందని, ఆయా ప్రశ్నలకు సమాధానాలు నింపి తిరిగి పంపాలని చెప్పారు. త్వరలో బీఈడీ, బీఈడీ (ఎస్ఈ) కోర్సులకు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నుంచి యూనివర్సిటీకి అనుమతి లభించిందన్నారు. త్వరలోనే ఈ రెండు కోర్సులకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ రెండు కోర్సుల్లో 500 చొప్పున సీట్లు ఉన్నాయన్నారు. బీఈడీలో అడ్మిషన్ పొందేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 45 శాతం మార్కులు ఉండాలన్నారు. ఈ రెండు కోర్సుల్లో అడ్మిషన్లు విడివిడిగా నిర్వహిస్తామని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు. యూనివర్సిటీలో కొత్తగా పీజీ డిప్లొమా ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ ఆపరేషనల్ మేనేజ్‌మెంట్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ ప్రథమ, మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షలు వచ్చే నెల 11వ తేదీ నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ రీజనల్ కో–ఆర్డినేటర్ పిచ్చయ్య, కరస్పాండెంట్ హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ చక్రాల కింద పడి డ్రైవర్ మృతి

బుచ్చిరెడ్డిపాళెం (విడవలూరు): ట్రాక్టర్ నడుపుతూ పట్టుజారి వెనుక చక్రాలు కింద పడి డ్రైవర్ సోడం నాగరాజు (38) మృతిపై శనివారం పోలీస్‌లు కేసు నమోదు చేశారు. ఎస్సై ఆనంద్‌భాస్కర్‌బాబు కథనం మేరకు మండలంలోని చెలికల గ్రామానికి చెందిన నాగరాజు తన సొంత ట్రాక్టర్‌లో ఇసుకను తీసుకుని శుక్రవారం రాత్రి మండలంలోని గోల్కొండాయితోపు గ్రామంలో అన్‌లోడ్ చేసి తిరిగి వస్తుండగా విడవలూరు, వావిళ్ల రోడ్డు మధ్యలో ట్రాక్టర్ స్టీరింగ్ అదుపు తప్పింది. దీంతో పట్టుజారిన నాగరాజు ట్రాక్టర్ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ విషయాన్ని అటుగా వెళుతున్న వాహనచోదకులు గుర్తించి తమకు సమాచారం అందించారు. ట్రాక్టర్ నంబర్ ఆధారంగా నాగరాజుది చెలికల గ్రామానికి చెందిన వాడిగా గుర్తించి వారికి సమాచారం అందించామన్నారు. దీనిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

| పాదలకూరు నిమ్మధరలు (కిలో) | | |
|---|---|---|
| | పెద్దవి | : రూ.30 |
| | సన్నవి | : రూ.18 |
| | పండ్లు | : రూ.7 |

## పెళ్లయిన వారం రోజులకే..

- పాముకాటుకు యువకుడి మృతి



శ్రీహరి మృతదేహం

అల్లూరు: పెళ్లయి పట్టుమని వారం రోజులు కూడా కాలేదు. కూలీ పనులకు వెళ్లిన ఓ యువకుడు పాముకాటుకు గురై మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన మండలంలోని నార్త్‌మోపూరు ఎస్టీకాలనీలో శనివారం జరిగింది. అల్లూరు ఎస్సై పి.శ్రీనివాసులరెడ్డి సమాచారం మేరకు.. నార్త్‌మోపూర్ ఎస్టీ కాలనీకి చెందిని పులి శ్రీహరి (20) వారం రోజుల క్రితమే పెళ్లయింది. కూలికెళ్తేనే కానీ పూట గడవని గిరిజనుడు కావడంతో శుక్రవారం సాయంత్రం తూర్పు గోగులపల్లి సాల్ట్ ఫ్యాక్టరీకి సమీపంలోని పొలాల్లో మందును పిచికారీ చేసేందుకు పనికి వెళ్లాడు. పొలం మందు పిచికారీ చేస్తుండగా పాముకాటుకు గురికావడంతో అతడిని నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## స్తంభాన్ని ఢీకొని వ్యక్తి మృతి



శీనయ్య మృతదేహం

కొడవలూరు: విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బైకిస్ట్ మృతి చెందారు. ఈ ఘటన కొడవలూరు మూలకట్ల సంఘం వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల సమాచారం మేరకు.. మండలంలోని గుండాలమ్మపాళెం గాంధీ గిరిజన సంఘంకు చెందిన తలపల శీనయ్య(48) మోటార్ బైక్‌పై శుక్రవారం రాత్రి విడవలూరులో సెకండ్ షో సినిమాకు వెళ్లారు. తిరిగి వస్తూ కొడవలూరు మూలకట్ల సంఘం వద్ద అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. అప్పటికే అర్ధరాత్రి కావడంతో స్తంభాన్ని ఢీకొని తీవ్రగాయాలతో పడి ఉన్న శీనయ్యను గంట వరకు ఎవరూ గుర్తించలేదు. అర్ధరాత్రి అల్లూరు వైపు వెళ్తున్న వారు రోడ్డు పక్కన పడి ఉన్న శీనయ్యను గమనించి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్న శీనయ్యను 108 సిబ్బంది నెల్లూరు ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. మృతుడి భార్య తలపల వనజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.సుబ్బారావు తెలిపారు.



| పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు | |
|---|---|
| బ్రాయిలర్ | : రూ.122 |
| లేయర్ | : రూ.95 |
| బ్రాయిలర్ చికెన్ | : రూ.214 |
| స్కిన్‌లెస్ చికెన్ | : రూ.238 |
| లేయర్ చికెన్ | : రూ.162 |



# సండే క్లాసిఫైడ్స్ సాక్షి

## EDUCATION

### DIRECT FINAL YEAR

■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-1925]

## REAL ESTATE

■జన చైతన్య, పార్థసారధి,అపోలో,ఆదిత్య, ఎం.జి బ్రదర్స్, సహజ సింధు, ధనలక్ష్మీపురం, కాకుపల్లి, మాదరాజు గూడూరు, బ్రహ్మదేవి ఏరియాలలో లే అవుట్‌లలోప్లాట్లుఅమ్మదలచిన. 94946 47066. [NA-21634]

■నెల్లూరు రూరల్ పరిధిలో అల్లీపురం వద్ద 40 లక్షలకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇండ్లపాట్లు, పొలములు, అపార్ట్‌మెంట్‌లు కొనుటకు. సంప్రదించండి: 98664 35396, 96763 81312. [NA-5079]

■MKలేఅవుట్ ప్లాట్‌నెం:19, పామ్‌కోస్ట్‌లో 77, గుండ్లపాళెం రోడ్‌లో 2ప్లాట్లు అమ్మబడును, జన చైతన్య,వసుధ,విజయలక్ష్మీ,జయనగర్,ద్వారకామయి నందు ప్లాట్లు కొనబడును. 9866410052. [NA-1230098]

■శ్రీనివాసకన్స్‌ల్‌టెన్సీ:మహావీర్, క్రిష్ణవేణి, త్రివేణి, ప్రశాంతి,వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మీ,పార్థ,జనచైతన్య,అపోలో,ఆదిత్య,ద్వారకామయిలలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 90004 34754. [NA-21616]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, ఆర్.కె, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-10400]

■కాకుపల్లి నుండిచిన్న చెరుకూరుకు పోవు రోడ్డులో ఉన్న లేఅవుట్‌లలో ప్లమ్ కాస్ట్, ఎం.జి.బ్రదర్స్ సుమిత్రానగర్, సింధు తపోవనం, అగ్రిగోల్డ్ లే అవుట్‌లలో ప్లాట్లు అమ్మదలచిన 94946 47066. [NA-21538]

■ 1 కోటి–50 లక్షలు రూపాయలతో ఇల్లు కావలెను. మినీ బైపాస్‌కు దగ్గరలో ఉండవలెను. సంప్రదించండి : 7981436627. [C-781293]

■ధనలక్ష్మీపురం, కాకుపల్లి, సింధూ తపోవన్, యం.జి.బ్రదర్స్, అగ్రిగోల్డ్, పార్థసారధి, పామ్ కోస్ట్ ఆదిత్య, అపోలో లేఅవుట్‌లలో ప్లాట్లు కొనబడును మరియు యం.కె. లే అవుట్ ప్లాట్ నెంబర్ 19 అమ్మబడును. సంప్ర: 98664 10052. [NA-1216455]

■నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.బి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-21539]

■40లక్షల నుండి 7కోట్ల వరకు ఇళ్ళు కలవు. 10లక్షల నుండి 10కోట్ల వరకు స్థలములు, పొలములు కలవు. 20లక్షల నుండి 1కోటి వరకు అపార్ట్‌మెంట్‌లు కలవు. మీ ప్రాపర్టీస్ అమ్మదలచిన 10రోజులలో అమ్మి ఇవ్వగలము. సంప్రదించండి: 7207000444. [NA-21635]

### FLAT FOR SALE

■ Nellore to Gudur Highway - 200 Meters, Ready to Occupy 2BHK and 3BHK Premium Flats From Rs. 2700/- Sqft. Contact: 70423 64999, 94407 30945 [NA-5243]

■Newly Constructed 2BHK Flats for sale in Iskon city Nellore, Ready to move Owner. Ph: 8142961601 [WB-48577]

■నెల్లూరు సింహపురి (మెడికవర్) హాస్పిటల్ వెనుక కావేరి టవర్స్‌లో ఫ్లాట్ నెం. 502 అమ్మబడును. సంప్రదించండి: 63039 18409. [N-5273]

■నెల్లూరు,వెంకటేశ్వరపురంహైవేఆనుకొని, వ్యాపారానికి & ఇంటికి అనువైన ఫ్లాట్స్ మా వెంచర్‌లో ఉన్నాయి.ఆదివారం కస్టమర్ మేళా సందర్భంగా ప్రతి ఫ్లాట్ పై 10,000/-తగ్గింపు. 9963222309. [N-1159245]

■ నెల్లూరు సిటీ ధనలక్ష్మీపురం, బొల్లినేని నర్సింగ్ కాలేజ్ దగ్గర మెయిన్ రోడ్డులోని నూతన అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 9959243663 [G-515]

■ నెల్లూరు సిటీ అపోలో ఆసుపత్రికి దగ్గర, హరనాదపురం నందు 3BHK అల్ట్రా ప్రీమియం ఫ్లాట్స్ (మొత్తం 5ఫ్లోర్లు, ఒక్కొక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. సంప్ర।। పృథ్వీ డెవలపర్స్. 9959243663 [G-514]

■నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9966008989. [NA-21574]

### HOUSE FOR SALE

■నెల్లూరు, రైల్వే ఫీడర్స్ రోడ్డు, పశువుల హాస్పిటల్ ఎదురుగా 34అం।।ల స్థలంలో వున్న ఇల్లు అమ్మబడును.ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి: 98403 89879, 98407 51030. [N-787837]

■లేక్‌వ్యూకాలనీ 4వ వీధిలో 16.5 అంకణముల స్థలములో 45అంకణములు కట్టుబడి కల్గిన పడమర ముఖం ఇల్లు అమ్మబడును. సంప్రదించండి: 9884445817,9642787780. [N-1230091]

■నెల్లూరు బాలాజీనగర్ 16వ క్రాస్‌రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్‌లో 51అం।।ల స్థలం (బిల్డింగ్‌తో) అమ్మకమునకు కలదు. No Brokers, Direct Buyers సంప్రదించండి: 94482 86029, 97010 01798. [NA-516]

### PLOT FOR SALE

■అన్ని వసతులతో దొడ్లవైరీ జొన్నవాడ ఆర్చి దగ్గరలో మెయిన్ రోడ్ నందు 25 అం।।ల DTCP ప్లాటు 9,50,000లకే. నో మీడియేషన్. వివరాలకు సంప్రదించండి. సెల్ : 63031 89893 [NA-11355]

■నెల్లూరు నగరానికి అతి చేరువలో కృష్ణపట్నం పోర్టు రోడ్డుకి NUDA అప్రూవ్ గల 25 అం।।ల తూర్పుఫేస్ ప్లాట్లుకలవు. అం. కేవలం 75,999/- మాత్రమే, లోన్‌సదుపాయంకలదు.9941913783 [NA-11216]

### HOUSE FOR SALE

మైపాడు రోడ్డు, నారాయణరెడ్డిపేట, సాయి బృందావనం లే అవుట్ నందు 25 అంకణములలో 20 అంకణాలు కట్టుబడి కలిగిన Double Bedroom తూర్పు వాకిలి ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నది (లోన్ సౌకర్యం కలదు) కంప్లీట్ ఉడ్ వర్క్‌తో చేసినది.

☎ 77803 33751

■నెల్లూరు, ధనలక్ష్మీపురం, కాకుపల్లిలో 20,25,30 అం।।ల నుడా అప్రూవ్డ్ ప్లాట్లు అం।।78 వేల నుండి 1 లక్ష 85 వేలు. బ్యాంక్ లోను కలదు. (40,50,60 ఫీట్ సిమెంట్‌రోడ్) నో బ్రోకర్స్. 9966731116. [NA-10421]

■బుచ్చిరెడ్డిపాళెం నుడా పరిధిలో 20 అంకణముల ప్లాట్స్. రూ. 6,00,000 అమ్మబడును. సంప్రదించండి: 63006 92596, 80081 64174. [NA-1227113]

■నెల్లూరు బాలాజీనగర్ పాత గౌడ హాస్టల్ ఏరియాలో ప్రహరీగోడ, గేటు కల్గిన 57 అంకణముల స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 99636 52426. [NA-532]

■పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో నూతన NUDA లే అవుట్ నందు 25అం।।ల ఈస్ట్, వెస్ట్ ప్లాట్లు సేల్స్‌కు కలవు. వివరములకు సంప్రదించండి: 78938 16550. [NA-21631]

■మైపాడురోడ్డు 3వ మైలు కస్తూరిగార్డెన్ నందు తూర్పు ఫేసింగ్ కల్గిన 25అం।।ల ప్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 99088 79897. [NA-21629]

■నెల్లూరు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, కోదండరామపురం,మహాలక్ష్మీగుడివీధిలో 15అం।।లు (21×50) పడమర వాకిలి గల ఖాళీ స్థలం అమ్మబడును. 1అం।। రూ. 3,50,000/-. 91774 79509. [NA-21632]

■నెల్లూరు చుట్టుప్రక్కల 10 కి.మీ. పరిధిలో ప్లాట్లు కొనదలచిన వారు 1అంకణం 50,000/- to 2లక్షలు రూ।।లకు ప్లాట్లు కలవు. సంప్రదించండి: 98859 83223, 83176 93425. [NA-5255]

■Plot For Sale : నెల్లూరు నరసింహకొండ టెంపుల్ రోడ్ దగ్గర, టెంపుల్ ఫ్రెంట్ లే అవుట్ నందు ప్లాట్ అమ్మకమునకు కలదు.వివరములకు సంప్రదించండి: 62810 74055. [N-787836]

■మూలాపేట దగ్గర గల శివగిరికాలనీ నందు తూర్పు ఫేసింగ్ కల్గిన 31అం।।ల స్థలం అమ్మబడును.1అంకణం 250000/- వివరములకు సంప్రదించండి: 80995 80581. [NA-21602]

■నెల్లూరు కార్పొరేషన్‌నరుకూరు సెంటర్ ప్రక్కన, DTCP లే అవుట్‌లో 19 అంకణాల తూర్పు ఫ్లాట్ అమ్మకానికి కలదు. అంకణం 60,000/- వేలు. వివరాలకు సంప్రదించండి. 93812 43199. [N-787834]

■ ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 7 ఎకరాల భూమి లో ఇల్లు గెస్ట్ హౌసెస్ మరియు విల్లాలు కట్టుటకు అమ్మబడును. ఫోన్ : 9500108888. [HA-28277]

■ కావలి మున్సిపాలిటీ నలంద స్కూల్ వెనుక 51 అంకనాలు (25 & 26 అంకనాలు) E & W ఫేసింగ్ ప్లాట్లు 2 సైడ్ రోడ్. ధర అంకనానికి 1 లక్ష రూపాయలు. Ph: 9703461111 [H-787481]

■నెల్లూరు నుండి 10నిమిషాల ప్రయాణం, ముత్తుకూరురోడ్‌కి కాకుపల్లి దగ్గర నుడా అప్రూవ్ లే అవుట్‌లో ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్‌తో వెంటనే ఇళ్ళు కట్టుకొనుటకు బ్యాంక్ లోను సౌకర్యంతోకలవు.సంప్రదించండి:63094 37221. [NA-10419]

### LEASE

■Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228. [HA-3268]

### TO-LET

■నెల్లూరు, హరనాధపురం, నాగసాయినగర్ దగ్గర 2BHK, 1BHK ఇల్లు బాడుగకు కలవు. వివరములకు సంప్రదించండి:91912 79809. [N-1216361]

■ఇండిపెండెంట్2BHKబాడుగకుకలదు.ఫ్యామిలీ, బ్యాచిలర్స్, ఆఫీసులకు, గోడౌన్‌లకు ఇవ్వబడును. కొండాయపాలెం,గొలగమూడిరోడ్.వివరములకు సంప్రదించండి: 95738 50969, 8500333655. [N-787831]

■నెల్లూరు MGమాల్ ప్రక్కన 1200 Sft. గల బిల్డింగ్ మొత్తంగా కాని / విడివిడిగా కాని ఆఫీసులకు / గోడౌన్స్‌లకు బాడుగకు ఇవ్వబడును. కారు పార్కింగ్ వసతి కలదు. సంప్ర।। 8106584618. [NA-21630]

■అల్లూరు ట్యాంక్ సెంటర్, నల్లవారి తోటలో రెండు అంతస్తుల భవనం హాస్పిటల్స్, ఆఫీస్, గెస్ట్ హౌస్‌లకు కార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: 94410 03848. [NA-5271]

■నెల్లూరు హరనాధపురంలో లేడీస్ లేదా జెంట్స్ హాస్టల్ నిర్వహించుటకు అనువైన 12రూములు గల బిల్డింగ్ బాడుగకు కలదు. వివరములకు సంప్రదించండి: 80085 38621 (నో బ్రోకర్స్). [NA-531]

■ నెల్లూరు సిటీ బృందావనం సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్ 4th ఫ్లోర్ సింగిల్ బెడ్ రూం ఇల్లు ఫ్యామిలికి లిఫ్ట్ సౌకర్యంతో బాడుగకు కలదు. సంప్ర: 9963014114. [C-781262]

### SERVICES

■బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5072]

### ASTROLOGY

■అడుగడుగునా సమస్యలు. భార్య భర్త గొడవలు ప్రేమించి మోసపోవడం, ఏది చేసిన కలిసి రాకపోవడం. స్త్రీ, పురుషులకు ఎటువంటి సమస్యలు అయినా మూడు రోజుల్లో పరిహారం. సంప్రదించండి: శ్రీ దివ్య సాయి జ్యోతిష్యాలయం. చిల్డ్రన్స్‌పార్క్, నెల్లూరు. సెల్: 89780 40701. [N-1216451]

### HOUSE FOR SALE

Single Bed Room Independent House Rs. 20,00,000/- లకు అమ్మబడును. Near Sri Chaitanya School, ధనలక్ష్మీపురం (New Construction)

☎ 88853 91824

### BUSINESS OFFER

■We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367 [Y-748948]

### DISTRIBUTORS

■Wanted Distributors. షుగర్ వ్యాధిగ్రస్థులకు వాడే నల్ల బియ్యం (Black Rice)కు జిల్లాలు వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సంప్ర: 8186097597. [T-1927]

### GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786661]

### FOR SALE

■నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని PVR కళ్యాణ మండపం ఎదురుగా, Sleeks Salon ప్రక్కన గల ఫ్రెండ్స్ లేడీ బ్యూటీ పార్లర్ అమ్మబడును. సంప్రదించండి: 95023 27712. [NA-5264]

■నెల్లూరు, నవాబుపేట, రామచంద్రాపురంలో 16.17 అం.చ.గ స్థలంలో 4 అంతస్తుల స్కూల్ భవనము& 1st to 10th రికగ్నేషన్, ఫర్నీచర్ ఆట వస్తువులుఅమ్మకానికి/లీజుకికలవు.9393351116 [NA-11219]

### SECOND SALES

■A to Z సెకండ్ హ్యాండ్ వస్తువులు మరియు గృహోపకరణాలు కొనబడును మరియు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 8019193030, 96183 10239. [NA-21622]

### HEALTH CARE

■అన్ని రకముల మందులు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పైల్స్, మధుమేహం, సెక్స్ సమస్యల ప్రభావవంతమైన ఫలితం, వాజీకరణం. డా।। అశోక్ త్రిపాఠి-సెల్: 7738897455 [K-1141937]

### MARRIAGE SERVICE

■వధువు కావలెను. 32Y, 5.9, డైవర్స్ అయిన వరుడుకు పిల్లలు లేని సెకండ్ మ్యారేజ్ వధువు కావలెను. కుల, కట్న ప్రసక్తి లేదు. నో మీడియేటర్స్. సంప్ర: 72869 92741. [NA-21601]

### TOURS & TRAVELS

■గంగపుష్కరాలకుACబస్సుయాత్ర:ఒరిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్‌లోనిపుణ్యక్షేత్రాలుచూచుటకుతే.12.4.23, 15రో।।9నైట్‌హాల్ట్స్,భో+రూంతో సహా1టి।। రూ. 22,500/-.మహాశివరాత్రికి శ్రీశైలం మహానంది యాగంటి 3రో।। బస్ టి।।+భో+రూం సహా టి 1కి రూ.4500,తే.17.2.23.బొబ్బలశేషయ్య.9866527640. [NA-2381]

### WANTED

■Job vacancy Computer Knowledge admin & sales stores dept (Female / Male) Contact : 97040 10217. [N-787832]

■ Computer Faculty For Tally with GST Experience : Minimun 5 years Contact : 75694 78732. [NA-5272]

■ Wanted Female Receptionist & Male Fitness Trainer. for more details Contact : 9030111935, 9949403797. [NA-21535]

■Wanted Teachers in Higher Section for Hindi, P.E.T and Computer Operator SAGE High School, Kakupalli. Contact : 91105 72349 [N-787833]

■Wanted Female Telecallers for Banking process. Current Office Centre, Fixed Salary, only married Women's. Contact : 79979 21150. [N-1216453]

■Wanted Men (Age Below 30 Years) as Computer Operator & Incharge in Ashok Dental Hospital Back Side, RTC Busstand, Sodhan Nagar, NLR-3. Cont :99494 14212. [NA-21633]

■Wantd Lady English Teacher and Lady Academic Incharge For Primary, Maths teacher (M/F) & Academaic Incarge (M/F) For High School to Work in a School at Nellore City. Contact : 99638 26419. [NA-5274]

■Good job opportunity. company Name: TRANZ MART, Q:10th to Any Degree / Diploma/ITI. (M/FM), Age Limit :18 to 28, Income:13000 to 19000, Location @ Nellore, Room + Food FREE. Cont: 9398150197 [A-278]

■Wanted Tele Callers (M/F) with computer knowledge. Qlf : Any Degree, Language : Telugu, Kannada, Tamil, Malayalam, Sal : 8,500 to 15,000, Near BV Nagar, Nellore. 9884777075, 8248588046. [NA-21625]

■ Looking for Field Executives for TJFC ( RBI reg NBFC since 1988 ), Minimum 5 years of experience in Finance or related areas, Job area : Nellore, Head office address : TJ Financial Consultancy & Invest ment Pvt Ltd . No 9; KR. Koil street West Mambalam, Chennai - 33, Mobile: 8667769651 & 9701260666, Email: tj_finance@yahoo.co.in [T-706]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ మెడికల్ షాపు నందు పనిచేయుటకు లేడీస్ / జంట్స్ వెంటనే కావలెను. సంప్రదించండి: 75698 97700. [NA-21621]

■అకౌంట్ సెక్షన్ నందు అనుభవం ఉన్న లేడీస్ కావలెను. వివరములకు సంప్రదించండి: 93986 44232, 94454 54786. [NA-21546]

■ప్రముఖ MNC కంపెనీలో పార్ట్‌టైం/ ఫుల్‌టైంగా పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వివరములకు సంప్రదించండి: 7815831615. [NA-21626]

### CHANGE OF NAME

I, JAIN POOJA MAHENDRAKUMAR (Old Name) resident of D.No: 24/7/26/1, Flat-No:102, First floor, Raj Heights, Near Kings Court Apartments, Magunta Layout, Nellore -524003, SPSR NELLORE Dt, AP. Here by declare that I have changed my name as POOJA JAIN (New Name) W/o : SHREYANS JAIN.

■నెట్ సెంటర్ నందు పనిచేయుటకు యువకులు కావలెను. Part Time / Full Time. వివరాలకు సంప్రదించండి. సెల్ : 91607 11786 [NA-5267]

■నెల్లూరులో ఇంటర్‌నెంట్ కేబుల్ హెల్పర్స్ & టెక్నీషియన్స్ కావలెను. జీతం: 12,000–16,000. వివరాలకు సంప్రదించండి: 99633 86499 [NA-5276]

■ఐ వరల్డ్ సెల్ ఫోన్ షాపు – సేల్స్ గర్ల్స్ 9000+6000,పార్ట్‌టైం5000+3000,రిపేర్‌బాయ్స్12000, జిరాక్స్,ఆన్‌లైన్‌సర్వీస్‌గర్ల్స్-9000,సిమ్‌కార్డ్‌బాయ్స్:7500.వాట్సాప్:9346677777,సెల్:9390999991. [N-1230092]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10–15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779856]

■ప్రముఖ బంగారానికి సంబంధించిన నెల్లూరు సంస్థలో పనిచేయుటకు గోల్డ్‌అప్రైజర్ అర్జెంటుగా కావలెను. వివరములకు సంప్రదించండి: 91500 61325, 91500 11538. [N-787838]

■N.G.K ఫుడ్స్ ప్రొడక్స్ నందు పర్మినెంట్‌గా పని చేయుటకు డ్రైవర్లు, సేల్స్‌మెన్ కావలెను. అనుభవం కగినవారికి ప్రాధాన్యత. వివరములకు సంప్రదించండి: 95333 02084. [N-1227148]

■మెట్రో మెడికల్స్ & సర్జికల్స్ షాపులో పని చేయుటకు అనుభవం కలిగిన Pharmacists కావలెను. వివరములకు సంప్రదించండి: 96770 10777, 98869 88862. [N-787835]

■నెల్లూరు నగరంలో వివిధ షాపులు, సంస్థల్లో పని చేయుటకు మహిళలు, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను, Qlf : 10th, జీతం : 10,000/- సంప్రదించండి: 9490765124 (జాబ్ కన్సల్టెన్సీ కాదు) [N-792486]

■అమృత చెస్ట్ హాస్పిటల్ నందు సెక్రటరీ మరియు హౌస్ కీపింగ్ విభాగంలో పని చేయుటకు అనుభవం కలిగిన యువతీ / యువకులు కావలెను. సంప్రదించండి: 90108 68509. [NA-21628]

■మోహన్‌జ్యూయలర్స్‌లోజ్యూయలరీసేల్స్ రంగంలో ప్రస్తుతం పనిచేస్తూ Exp. 3సం।।– 5సం।। కలిగినసేల్స్‌బాయ్స్ కావలెను. నెల్లూరు టౌన్‌లోని వారికిప్రాముఖ్యత.జీ.25,000/-. 9866191325. [NA-81]

■నెల్లూరు, అయ్యప్పగుడి దగ్గర ఉడ్ కాంప్లెక్స్ లోని మా ప్లైఉడ్ షాపులో పని చేయుటకు టాలీలో అనుభవం గల అకౌంటెంట్ (స్త్రీ/పు) కావలెను. సంప్రదించండి: 81796 06077. [NA-10420]

■RV Associates (Cement& Steel)నెల్లూరు, కోవూరు, నార్త్‌రాజుపాలెం మా షాప్ నందు గుమాస్తాలు కావలెను. స్థానికులకు ప్రాధాన్యత . ఆకర్షణీయమైన జీతం.సంప్ర: 94405 87990. [NA-5275]

■నెల్లూరు, బజాజ్ సర్వీస్ సెంటర్ నందు పని చేయుటకు అనుభవము గల మెకానిక్ కావలెను. అనుభవము బట్టి జీతం కలదు. వివరాలకు సంప్రదించండి : 90329 59390. [NA-11217]

■నెల్లూరు, VRC సెంటర్ నందు ఉన్నా ఆఫీస్‌లో పని చేయుటకు కొరకు 30 నుండి 40సం।।లోపు ఉన్న ఆడమనిషి కావలెను. WorkTime : 9.30am to 6.00pm. సంప్రదించండి : 63050 74123. [NA-11218]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పనిచేయుటకు యువతి / యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 95501 89885, 99082 99973. [NA-5266]

■నెల్లూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం ఉన్న ANM నర్సులు కావలెను. వసతి సౌకర్యం కలదు. వివరాలకు సంప్రదించండి: 98490 48429, 94931 24729. [NA-1467]

■10th పాసైన స్త్రీ, పురుషులు మీ ప్రాంతాల్లో ఉంటూ ప్రముఖ భీమా, రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఏజెంట్లుగా కావలెను. జీతం: 15వేలు. సంప్రదించండి: 83746 99751. [NA-5237]

■నెల్లూరు,మినిబైపాస్‌రోడ్డు TDPఆఫీస్ ఎదురుగా HPCLపెట్రోల్ బంకులో పని చేయుటకు పంప్ బాయ్స్ / గర్ల్స్ కావలెను. జీతం: 12,000/-. సంప్రదించండి: 89199 23469, 83418 28889. [NA-21624]

■సేల్స్‌గర్ల్స్:నెల్లూరులోని REENBOOG ట్రెండ్స్ టెక్స్‌టైల్ షోరూంలో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. అనుభవం వున్నా / లేకున్నా అర్హులే. ఆకర్షణీయమైన జీతం. 93469 17619 [NA-2385]

■శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. Address : కొండాయిపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. సెల్ : 88855 67277, 89850 48177 [NA-5268]

■ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉపాధి అవకాశం ఇన్సూరెన్స్ కంపెనీలో పని చేయుటకు ఇన్సూరెన్స్ కన్సల్టెన్స్ కావలెను. మీ సంపాదన మీ చేతుల్లో. No Age Limit. Contact : 99593 42233. [NA-5265]

■సెక్యూరిటీఫీల్డ్‌లో మార్కెటింగ్&ఆపరేషన్స్‌లలో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. 30వేలు జీతం+ 20వేలు ఇన్సెంటివ్స్ & TA, DA. Mega ForceSecurity,B.V.Nagar.Ph: 76800 77930. [NA-5261]

■మార్కెటింగ్ మేనేజర్ (Male) కావలెను. (8గం।। డ్యూటీ-20వేలు జీతం+10వేలు ఇన్సెంటివ్స్ & TA) Qlf: Degree - PG, Age: 30-40. Mega mart, BV Nagar.Cell:76800 77931. [NA-5262]

■సేల్స్‌బాయ్స్ కం డెలివరీ బాయ్స్ కావలెను. (8గం।।లు డ్యూటీ-12వేలు, 10గం।। డ్యూటీ-15వేలు జీతం. Qlf: 10th-Degree, Age: 20-30, Megamart, BV Nagar. 76800 77929. [NA-5263]

### CHANGE OF NAME

I, ANNAM JAYAMMA(Old Name) resident of Guntakatta Village, Vallur post, Muthukuru Mandal, SPSR NELLORE Dt, AP. Here by declare that I have changed my name as ANNAM JAYALAKSHMI (New Name) M/o: ANNAM YAMINI.

■Sai Marine Exports Pvt.Ltd, నెల్లూరు, నారాయణరెడ్డిపేటనందు పని చేయుటకు అడ్మిన్, HR,ప్రొడక్షన్ సూపర్‌వైజర్స్, క్వాలిటి స్టాఫ్ (M/F) కావలెను.Qlf:డిగ్రీ, MBA ఆపైన. నేరుగా సంప్ర. [NA-21614]

■Secur Security సర్వీసెస్, నారాయణరెడ్డిపేట పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్,లేడీగార్డ్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 98666 54477. [NA-21615]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్‌రోడ్‌లో AMR పెట్రోల్‌బంక్ నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు పంప్‌బాయ్స్ -5No's కావలెను. జీతం: 11,000/-.సంప్ర:8985264143, 9494797343. [NA-5259]

■గౌతమి ఎలక్ట్రానిక్స్‌లో LED TVలు హోమ్ థియేటర్స్,Stabilizers ను సేల్స్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15000-20000, TA+DAఅదనం. 6300233491, 8142684284. [NA-21603]

■ తిరుపతిలో ఇంట్లోనే ఉండి వంట పని ఇంటిపని చేయుటకు తెలుగు తెలిసిన 45సం. లోపు ఒంటరి మహిళ కావలెను. 9533952626, 8520091865. [T-705]

■ ప్రముఖ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.(2 Wheeler must) , ✆ 9100671117, 6300006860. [T-8962]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190552]

■ ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డులు కావలెను. ✆ 70935 72711, 99594 54050 [B-786729]

■కందుకూరులోని ప్రముఖ వైద్యశాలకు ల్యాబ్ టెక్నీషియన్లు మరియు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ 95056 12088, 90324 46303 [O-759015]

■ అపోలోట్రైనింగ్& జాబ్:అ:10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా. 9154695289, 9121293125, 8977011128, 9154301852 అపోలో ట్రైనింగ్ & జాబ్ లింక్‌ని క్లిక్ చేయండి.https://careers.apollopharmacyapp/apollo/ [T-1173457]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ మా కంపెనీ వ్యాపార ప్రకటనలు SMS చేయుటకు స్త్రీ / పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్: 72074 45296 [V- 5618]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ. 18k. ఏజెంట్ కమీషన్ 3k. ఫోన్ : 9640259988, 9640198899. [H-786821]

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకొవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను, ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr. Q:5th-Degree, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 799537 4999 [HA-898]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-10046]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర।। 9391912949, 040-40123376. [H-792805]

■ చెన్నైలో ఉన్న చిన్న తెలుగు కుటుంబంలో పనిచేయుటకు ఆడ పనిమనిషి కావలెను. వయస్సు 50 సం।।లోపు. మంచి జీతం, వసతి ఇవ్వబడును. CT: 7871164733 [HI-1069590]

■జయభారత్ హాస్పిటల్ నెల్లూరు నందు పని చేయుటకు ANM, GNM, B.Sc. చదివి అనుభవం కలిగిన నర్సులు కావలెను. జయభారత్ హాస్పిటల్, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. 97084 41144, 809999 27250. [NA-5078]

## గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.

ఆ పైన పంపిన ప్రకటనలు ప్రమరించబడవు.